క్లుప్తంగా

ఎమ్మెల్యే ఆర్థికసాయం



బిజినేపల్లి: మండలంలోని శాయిన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌ కార్యకర్త బోయ యాదయ్య మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా.రాజేష్‌రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి భరోసా ఇచ్చారు. మాజీ సర్పంచ్‌ ఆవంతి, నాయకులు శివ, శంకర్‌, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పూజ



వెల్దండ: మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్‌ భూపతిరెడ్డి ఇంట్లో ఆదివారం అయ్యప్ప స్వాములు పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణంతో మార్మోగింది. పూజకు మహిళలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం స్వాములకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు, కత్తిస్వాములు, నాయకులు సంజీవ్‌కుమార్‌, శ్రీనివాస్‌రెడ్డి, సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



తెలకపల్లి: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని పాఠశాలలకు సంబంధించిన 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఆదివారం పునరుత్పాదక వనరులు అనే అంశంపైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అనంతరం ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలకు మౌలిక వసతులు, ఉచిత విద్యుత్‌, ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, నూతన ఉపాధ్యాయుల నియామకం, జాబ్‌క్యాలండర్‌, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిందన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా కట్టడి చేస్తుందని, విద్యార్థులకు కాస్మెటిక్‌ చార్జీలు, మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్‌, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



చారకొండ: వచ్చే స్థానిక ఎన్నికల్లో సత్తాచాటుదామని బీజేపీ మండల అధ్యక్షుడు వెంకట్‌గౌడ్‌ అన్నారు. ఆదివారం మండలంలోని చంద్రాయన్‌పల్లిలో బీజేపీ నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల వారీగా పార్టీ బలోపేతం, సభ్యత్వంపై చర్చించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో బీజేపి సత్తా చూపాలన్నారు. సమావేశంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నాగర్‌కర్నూల్‌రూరల్‌: స్థానిక శ్రీవాణి విద్యాలయంలో 2001–2002 విద్యా సంవత్సరం పూర్వవిద్యార్థులు ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేట్‌ ఫంక్షన్‌ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్‌, భాగ్యలక్ష్మి, కళావతి, చారి, రవిశంకర్‌, రాఘవేందర్‌, రామకృష్ణ, లింగమయ్య, శ్రీకాంత్‌ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

నాగర్‌కర్నూల్‌ క్రైం: ప్రభుత్వం ఉద్యోగులకు పదవీవిరమణ సహజమని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. ఇంటెలిజెన్స్‌ విభాగంలో పనిచేస్తున్న ఏఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి పదవీవిరమణ కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా కేంద్రలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌ హాల్‌లో నిర్వహించారు. ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి హాజరై మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అనంతరం ఏఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించారు.

మొక్కల పెంపకానికి సిద్ధం

- ప్రతి జీపీలో నర్సరీ ఏర్పాటు
- 32 గ్రామాల్లో ముమ్మరంగా పనులు
- 8500 చొప్పన మొక్కలు పెంచేందుకు ఏర్పాట్లు



చౌదర్‌పల్లిలో మట్టిమిశ్రమాలను చేస్తున్న కూలీలు



విత్తనాలను నాటేందుకు సిద్ధం చేసిన కవర్‌బెడ్లు



కంటోనిపల్లిలో కవర్లల్లో మట్టిని నింపుతున్న పనులను పరిశీలిస్తున్న అధికారులు

వెల్దండ: పచ్చదనం విస్తరణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలలో మొక్కలు పెంచేందుకు ప్రణాళికలు చేపట్టింది. వనమహోత్సవంలో మొక్కలను సిద్ధం చేసేందుకు అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని మొత్తం 32 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రతి నర్సరీల్లో 8500 మొక్కలను పెంచడానికి ప్రణాళికలు రచించారు. నర్సరీల్లో విత్తనాలను నాటించడానికి కవర్‌బ్యాగ్‌లను మిశ్రమ మట్టితో నింపుతున్నారు.

మట్టి మిశ్రమాలు కలిపి..

నర్సరీల్లో విత్తనాలను మొలకెత్తించడానికి మట్టి మిశ్రమాలను చేస్తున్నారు. రెండుభాగాలు ఎర్రమట్టి, ఒకభాగం పశువుల ఎరువు, ఒకభాగం నల్లమట్టి తోపాటు మెగ్నిషియం సూపర్‌పాస్పేట్‌తో మట్టిని పూర్తిగా మిశ్రమం చేస్తున్నారు. జాతీయ ఉపాధి హామీ కూలీలతో మట్టిమిశ్రమాలను బాగా కలిసే విధంగా చేయించి అనంతరం జల్లిపట్టి మెత్తటి మట్టిని పాలిథిన్‌ కవర్లలో నింపుతారు. అప్పుడు ఎంచుకున్న విత్తనాలను నాటిస్తారు.

ఉపయోగకరంగా మొక్కలు

ప్రభుత్వం నర్సరీల్లో రైతులకు ఉపయోగపడే విధంగా మొక్కలు పెంచేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నాటిన ప్రతి మొక్క ఉపయోగంగా ఉండాలని జిల్లా అధికారులు సంబంధిత అధికారులను ఆదేశించారు. మేలైన విత్తనాలను ఎంచుకోవాలని సూచించారు. కానుగా, రేన్‌ట్రీ, టీకోమా, గన్నేరు, పండ్ల మొక్కల్లో జామ, నేరుడు, సీతాఫలంతోపాటు అలంకరణ పూల మొక్కలను పెంచేందుకు చర్యలు తీసుకున్నారు. ఇందులో ప్రత్యేకంగా 1000 మొక్కల వరకు ఈత, తాటిచెట్లను పెంచడానికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.

మండలానికి 2.27లక్షల మొక్కలు లక్ష్యం

మండలంలోని 32 గ్రామ పంచాయతీల్లో కలసి మొత్తం 2.72 లక్షల మొక్కలను పెంచేందుకు లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో 8500 మొక్కలు తగ్గకుండా పెంచడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల చివరి నాటికి మట్టినింపి విత్తనాలను నాటిస్తామని అధికారులు పేర్కొన్నారు. దాదాపుగా అన్ని గ్రామాల్లో ప్రభుత్వ స్థలాల్లో నర్సరీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి వారం డబ్బులు అందించడానికి కృషి చేస్తున్నారు.

పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



నర్సరీల్లో మొక్కల పెంపకానికి ఉపాధి హామీ సిబ్బంది పనులను వేగవంతం చేయాలి. ప్రతి గ్రామంలో మట్టిమిశ్రమాలతో కవర్‌బ్యాగుల్లో మట్టిని నింపాలి. ఈనెల చివరి నాటికి పనులు పూర్తి చేసి విత్తనాలను నాటించాలి. మండలానికి ఇచ్చిన 2.72 లక్షల మొక్కల పెంపకానికి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పండ్ల, పూలమొక్కలు, రైతులకు ఉపయోగపడే మొక్కలను పెంచేవిధంగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. ఇప్పటి వరకు దాదాపుగా అన్ని నర్సరీలలో పనులు పూర్తి చేశాం.

– సత్యపాల్‌రెడ్డి, ఎంపీడీ, వెల్దండ

మల్లేష్‌ మృతి పార్టీకి తీరని లోటు

నాగర్‌కర్నూల్‌రూరల్‌: సీపీఐ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్‌ బాలమల్లేష్‌ ఆకస్మికంగా మృతి చెందడం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు హెచ్‌ ఆనంద్‌జీ, వార్ల వెంకటయ్యలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో బాలమల్లేష్‌ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం శివశంకర్‌, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కందూరి వెంకటమ్మ, ఏఐకెస్‌ జిల్లా అధ్యక్షులు కృష్ణ, వి. రవిందర్‌, కపిలవాయి గోపి, కొత్త రామస్వామి, మల్లమ్మ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాలమల్లేష్‌ మృతిచెందడంతో అయనకు ఆ పార్టీ నాయకులు ఆదివారం అంబేద్కర్‌ చౌరస్తా వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్‌ నాయకుడు కందాల రామకృష్ణ మాట్లాడుతూ పార్టీ గొప్ప కార్యకర్తని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు యేసయ్య, సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు, లక్ష్మణస్వామి, మద్దిలేటి, ప్రకాష్‌, శ్రీశైలంగౌడ్‌, రాములు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

తెలకపల్లి: సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేష్‌ మృతి పార్టీకి తీరనిలోటు అని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులుగౌడ్‌ అన్నారు. కార్మికుల కర్షకుల పక్షన నిరంతరం పోరాటం చేసిన విప్లవకారుడు మల్లేష్‌ అని పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మల్లేష్‌ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కేశవులుగౌడ్‌, రవిందర్‌, బాలమురళీ, ఆంజనేయులు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్పీపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

కోడేరు: కాంగ్రెస్‌ నాయకులు డాక్టర్‌ ఆర్‌ఎస్‌ ప్రవీణ్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని బీఆర్‌ఎస్‌ నాయకులు యాపచెట్టు లాలు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల అభివృద్ధికి ఎంతో కృషి చేసి పేద విద్యార్థుల విద్యా సామర్థ్యాలను మెరుగుపర్చారని పేర్కొన్నారు. ఆర్‌ఎస్పీపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వెంటనే ఆయనకు క్షమాపణ చెప్పాలని ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

అసత్య ఆరోపణలు తగదు

తిమ్మాజిపేట: ఆర్‌ఎస్‌ ప్రవీణ్‌కుమార్‌పై మంత్రి కొండా సురేఖ అసత్య ఆరోపణలు చేయడం తగదని నాగర్‌కర్నూల్‌ జిల్లా స్వేరో నాయకులుగిద్ద విజయ్‌కుమార్‌ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఆర్‌ఎస్పీకి మంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్‌ చేశారు. లేని పక్షంలో స్వేరో నెట్‌వర్క్‌ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

పోలీస్‌ కిష్టయ్యకు నివాళి



వెల్దండ: మండల కేంద్రంలోని ముదిరాజ్‌ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోలీస్‌ కిష్టయ్య చిత్రపటానికి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్‌ కసారపు వెంకటయ్యముదిరాజ్‌, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో పోలీస్‌ కిష్టయ్య అమరవీరుడయ్యాడని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ముదిరాజ్‌ సంఘం మండల అధ్యక్షుడు మల్లేష్‌ముదిరాజ్‌, నాయకులు లింగంముదిరాజ్‌, కృష్ణముదిరాజ్‌, ఎర్రశ్రీనుముదిరాజ్‌, బాలకృష్ణ, ధనుంజయ్యయ, నాయకులు జంగయ్య, నిరంజన్‌, కొండల్‌, తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు పంపిణీ



వెల్దండ: మండలంలోని చెర్కూర్‌ గ్రామానికి చెందిన పురుగుల సాయికుమార్‌కు ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్‌ ద్వారా మంజూరైన రూ.60వేల చెక్కును ఆదివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆయన గృహంలో బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేదలకు సీఎంఆర్‌ఎఫ్‌ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్‌ డైరెక్టర్‌ చెర్క రాజశేఖర్‌, ఆయా గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



కల్వకుర్తిరూరల్‌: పట్టణంలోని వాసవీభవనంలో 2025 సంవత్సరానికి ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాదంరాఘవేందర్‌, కార్యదర్శిగా నీల కోటీశ్వర్‌, కోశాధికారిగా మాసిపెద్ది రవికుమార్‌లను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్‌ ఇంటర్నేషనల్‌ సీనియర్‌ వైస్‌ ప్రెసిడెంట్‌ జూలూరి రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో వాసవీ క్లబ్‌ల ద్వార సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్‌ అడిషల్‌ ట్రెజరర్‌ హరికృష్ణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్‌ కల్మిచర్ల రమేష్‌, శంకర్‌, శ్రీనివాసులు, అంజనేయులు, అశోక్‌కుమార్‌, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

డ్యాన్స్‌ పోటీలో డీఏవీ విద్యార్థులు ప్రతిభ



దోమలపెంట: నటరాజ్‌ డ్యాన్స్‌ అకాడమీ ఆధ్వర్యంలో శ్రీశైలం డివిజన్‌ స్థాయి డ్యాన్స్‌ పోటీలలో ఈగలపెంట డీఏవీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటుకున్నారు. శ్రీశైలం, సున్నిపెంట, ఈగలపెంట ప్రాంతాల్లోని అన్ని పాఠశాలల విద్యార్థులు డ్యాన్స్‌ పోటీలలో పాల్గొన్నారు. జూనియర్స్‌ విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థాయి బహుమతులు, సర్టిఫికెట్లను, షీల్డులను అందుకున్నారు. భరద్వాజ్‌, సాయి, ఆయుష్‌ కుమార్‌, సుశాంక్‌, శ్యాంకుమార్‌, అశ్వంత్‌ నాయక్‌ డ్యాన్స్‌లో ప్రతిభ కనబర్చారు. ప్రిన్సిపాల్‌ జయప్రసాద్‌, ఉపాధ్యాయులు హేమ, శ్రీనివాస్‌ తదతరులు పాల్గొన్నారు.

మైసమ్మ జాతరకు భక్తుల రద్దీ

పెద్దకొత్తపల్లి: నాయనోనిపల్లి మైసమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మైసమ్మ దేవతను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. రైతులు వానాకాలంలో సాగుచేసిన రైతులు వరిధాన్యం విక్రయించిన తర్వాత అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీ. ఈ సందర్భంగా రైతులు అమ్మవారికి మొక్కులు చెల్లించేందుకు అధికసంఖ్యలో తరలివచ్చారు. నైవేద్యాలు సమర్పించారు. ఎనిమిది వేల మంది భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ చైర్మన్‌ శ్రీనివాసులు తెలిపారు.

గడ్డివాము దగ్ధం

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో గడ్డివాము దగ్ధమైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మేకల రామకృష్ణ పశువుల కోసం నిల్వ ఉంచిన గడ్డివాముకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. గమనించిన రైతులు కొల్లాపూర్‌ అగ్నిమాపక సిబ్బందికి అధికారులకు సమాచారం అందించారు. ఫైర్‌ ఇంజన్‌లో సాంకేతిక లోపం కారణంగా రాలేకపోయారు. దీంతో స్థానికులు వాటర్‌ ట్యాంకర్‌ ద్వారా మంటలను అదుపు చేశారు. రూ. 20 వేల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు.

రోడ్డుకు మరమ్మతు



కల్వకుర్తిరూరల్‌: మండలంలోని కుర్మిద్ద, మాదారం రోడ్డు గుంతలమయంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గం ద్వారా దాదాపు 10 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు కొనసాగిస్తారు. పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో బీజేపీ నాయకులు బండెల రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డిలు మానవత దృక్పథంగా సొంత డబ్బులు వెచ్చించి పనులు చేపట్టారు. గుంతలతో మట్టిని పోయించి చదును చేశారు. ఆయా గ్రామాల ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

గుండాలలో ప్రత్యేక పూజలు



శివలింగం ఆకారంలో దీపాలను అలంకరిస్తున్న మహిళలు

వెల్దండ: మండలంలోని గుండాల అంబా రామలింగేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక అమావాస్య సందర్భంగా ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుండాల కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించారు. భక్తులు శివుడికి అభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. అనంతరం సాయంత్రం మహిళలు దీపాలను వెలిగించారు. శివలింగాన్ని అలంకరించి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో స్వామివారి పల్లకీసేవ

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా అంజనేయస్వామి వారి పల్లకీ సేవ ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం పురోహితులు ప్రత్యేక అభిషేకాలు చేసి సింధూరం, తమలపాకులతో స్వామి వారిని అలంకరించారు. అనంతరం పల్లకీలో స్వామివారి ప్రతిమను ఉంచి పురవీధుల గుండా ఊరేగించారు. మహిళలు మంగళహారతి ఇచ్చారు. కార్తీక పౌర్ణమి భజనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దాచేపల్లి వేణుగోపాల్‌, కమిటీ సభ్యులు వేణుగోపాల్‌గౌడ్‌, మురళి, శాంతయ్య, రాము, బాల్‌రాజ్‌, తదితరులు పాల్గొన్నారు.



భక్తిగీతాలను ఆలపిస్తున్న భక్తులు

మాలల సింహగర్జనకు తరలిన నాయకులు



ఉప్పునుంతల నుంచి సభకు తరలివెళ్తున్న మాల మహానాడు నాయకులు

సాక్షి, నెట్‌వర్క్‌: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మాలల సింహగర్జన సభకు జిల్లా వ్యాప్తంగా మాల సంఘాల నాయకులు తరలివెళ్లారు. ఆయా మండల కేంద్రాల్లో బీఆర్‌ అంబేద్కర్‌ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వివిధ వాహనాల్లో సభకు తరలివెళ్లారు. పలు మండలాల్లో ర్యాలీలు నిర్వహించారు. కొల్లాపూర్‌లో మాలమహానాడు జిలా అధ్యక్షుడు కలమంద శేఖర్‌ మాట్లాడుతూ దళితులను విభజించడం సరైంది కాదన్నారు. దళితుల ఐక్యతకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో సామ మహేష్‌, జిల్లా వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కూన నిరంజన్‌, ఎర్ర శ్రీను, మూలే కుమార్‌, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి చింతసత్తి ఉన్నారు.



బిజినేపల్లిలో సభకు తరలివెళ్తున్న నాయకులు

రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలి



మాట్లాడుతున్న సింగిల్‌విండో డైరెక్టర్‌ శేఖర్‌

వెల్దండ: రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి రైతుపండగను చేసుకోవాలని సింగిల్‌విండో డైరెక్టర్‌ శేఖర్‌ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు భరోసా ద్వారా ఎకరానికి రూ.15వేలు అందిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కొంత మందికి మాత్రమే రుణమాఫీ అయ్యిందని విమర్శించారు. రైతుల సమస్యలను తీర్చకుండా రైతు పండగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు మాజీ ఉపసర్పంచ్‌ నర్సింహ్మా, శ్రీను, ప్రసాద్‌, రామచంద్రయ్య, శ్రీను రామచందర్‌ తదితరులు ఉన్నారు.

కేఎల్‌ఐ కాల్వను పరిశీలించిన మాజీ ఎంపీపీ



కోడేరు: మండలంలోని రాజాపూర్‌ ఎంజే 6 కెనాల్‌ను మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్‌రావు ఆదివారం పరిశీలించారు. రైతులు సాగునీరు రావడం లేదని చెప్పడంతో ఎల్లరాయుని చెరువుకు నీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి రైతుకు సాగునీరు అందించడమే కాంగ్రెస్‌ ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు.

హమాలీలను ఏర్పాటు చేయాలి

లింగాల: మండలంలోని ఆయా గ్రామాల్లో సింగిల్‌ విండో, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలను ఏర్పాటు చేసి సకాలంలో ధాన్యాన్ని తూకం వేయించాలని అంబట్‌పల్లి గ్రామ కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షుడు అచ్యుతారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో సంబంధిత అధికారులను కోరారు. కొనుగోలు కేంద్రాలకు అరకొర ధాన్యం వస్తుందని, వచ్చిన ధాన్యాన్ని సకాలంలో తూకం చేయక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. తుఫాను వర్షాలకు ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు తంటాలు పడుతున్నారని, రైతుల ఇబ్బందులను గమనించి కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని పరిశీలించి వెంటనే తూకం వేయించాలని, సన్న వడ్లకు ప్రభుత్వం చెల్లించే రూ.500 బోనస్‌ విషయంలో రైతులకు తెలియపర్చాలని ఆయన కోరారు.

సమష్టిగా పనిచేద్దాం



కల్వకుర్తిరూరల్‌: పట్టణంలోని తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేయనున్న గద్దర్‌ విగ్రహావిష్కరణ పనులను సమష్టిగా ముందుకువెళ్దామని విగ్రహ కమిటీ కన్వీనర్‌ లక్ష్మణశర్మ కోరారు. ఆదివారం కల్వకుర్తిలో విగ్రహ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో సభ్యుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల విగ్రహ భూమిపూజ కార్యక్రమం చేపట్టామని త్వరలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందామని అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు, గద్దర్‌ అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

పీవనగండ్ల: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై ఆదివారం ప్రజా విజయోత్సవాల కళాయాత్రలో భాగంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందం సభ్యు లు తమ ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కలిపించారు. రైతుల కళ్లాల వద్ద కళారూపాలను ప్రదర్శిస్తూ మహాలక్ష్మీ పథకం, 500 రూ.ల బోనస్‌, వడ్డీలేని రుణాలు, రైతు రుణమాఫీ తదితర సంక్షేమ పథకాలపై కళారూపాలను ప్రదర్శించడం పలువురిని ఆకర్షించాయి. కళాబృందం టీం లీడర్‌ గుడిసే శివలింగం, కళాకారులు శ్రీనివాసులు, కృష్ణయ్య, నర్సింహ, రాజు, సువర్ణ, రాధ పాల్గొన్నారు.

